RNI/APTEL/2023/85189

# పల్నాటి సాక్షి

ప్రజా వారధి పల్నాటి సాక్షి

జాతీయ తెలుగు దిన పత్రిక

పల్నాటి సాక్షి
జాతీయ తెలుగు దినపత్రిక
పల్నాటి సాక్షి తెలుగు డైలీ దినపత్రికలో పని చేయుటకు, ఆంధ్ర, తెలంగాణ, లోని పలు జిల్లాలకు రిపోర్టర్స్ కావలెను.
జిల్లా బ్యూరో, జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జిల్లా క్రైమ్ రిపోర్ట్, జిల్లా యాడ్స్ రిపోర్టర్, నియోజకవర్గ డివిజన్ ఇన్‌చార్జ్, నియోజకవర్గ ఆర్సి ఇన్‌చార్జ్, మండల రిపోర్టర్
ఆసక్తి ఉన్న రిపోర్టర్స్ ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు
ఎడిటర్ సైదారావు : 8919255756
జిల్లా ఇన్‌చార్జ్ : జ్యోతిరాజు 9440538222, 8919137592

సంపుటి : 03 సంచిక : 125 ప్రచురణ : గుంటూరు సంపాదకులు : నంబూరి చిన్న సైదయ్య శనివారం 1-11-2025 పేజీలు: 8 వెల : రూ. 3/-

CIRCULATED AT ANANTAPUR, GUNTUR, KRISHNA, EAST & WEST GODAVARI, PRAKASAM, NELLORE, VISAKHAPATNAM, VIZIANAGARAM, KURNOOL, KADAPA, SRIKAKULAM, CHITTOOR

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

### ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం



పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు

రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి

అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# అమరావతి పనుల్లో జాప్యం వద్దు...

# గడువులోగా పూర్తి చేయాల్సిందే: సీఎం చంద్రబాబు

### అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష

- నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టీకరణ
- రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన
- రాజధాని సుందరీకరణ, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తానని వెల్లడి



అమరావతి, అక్టోబర్ 31(పల్నాటి సాక్షి): రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో కచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజధానిలో చేపట్టిన భవన నిర్మాణాల పురోగతి, సుందరీకరణ పనులు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఏయే నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎంతమంది వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉన్నారు, నిర్మాణ సంస్థలు అవసరమైన మెషినరీ, మెటీరియల్‌ను సమకూర్చుకున్నాయా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి తానే స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పనుల్లో కొంత జాప్యం జరిగినా,

మిగతా 2లో...

## సర్దార్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఘన నివాళులు




అమరావతి, అక్టోబర్ 31(పల్నాటి సాక్షి): : భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మహనీయుడు సర్దార్‌ను స్మరించుకున్నారు. జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి పటేల్ అని ముఖ్యమంత్రి అన్నారు. దేశ ఐక్యతకు సర్దార్ ఎంతో కృషి చేశారని మంత్రి లోకేష్ వెల్లడించారు.

చంద్రబాబు ట్వీట్..

'భారత రాజ్యాంగంలో పౌరులకు ప్రాథమిక హక్కులు మాత్రమే కాదు, వాటిని కాపాడే బాధ్యత కూడా ప్రతి పౌరుడిదని బోధించిన మహనీయ దార్శనికుడు... ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి... దేశ సమగ్రతకు మార్గదర్శకుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆత్మస్ఫూర్తికి నివాళులు' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఫలించిన చర్చలు..

## ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం




### ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇటీవల నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు

కొనసాగించేందుకు అంగీకరించిన యాజమాన్యాలు ప్రభుత్వంతో జరిగిన చర్చలు విజయవంతం బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన సర్కార్ కొద్దిరోజులుగా తీవ్ర ఇబ్బందులు పడిన రోగులు

అమరావతి, అక్టోబర్ 31(పల్నాటి సాక్షి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రోగులకు ఊరటనిచ్చే వార్త. కొద్దిరోజులుగా ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. పెండింగ్ బకాయిల విడుదల విషయమై ప్రభుత్వానికి,

మిగతా 2లో...

## కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన

కుంచనపల్లిలో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేశ్ మంత్రికి బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నాయకులు, అధికారులు

2లో



అమరావతి, అక్టోబర్ 31(పల్నాటి సాక్షి): మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.

## పాండురంగ స్వామి ఉత్సవాలు..

## పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి



2లో

కృష్ణా జిల్లా, అక్టోబర్ 31(పల్నాటి సాక్షి): : జిల్లాలోని మచిలీపట్నంలో చిలకలపూడి పాండురంగ స్వామి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటి (శుక్రవారం) నుంచి ఆరు రోజుల పాటు స్వామి వారి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సతీసమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయానికి వచ్చిన మంత్రికి మేళతాళాలు, పూర్ణ కుంభంతో ఉత్సవ కమిటీ స్వాగతం పలికింది. ఆపై స్వామివారిని దర్శించుకుని..

## సునీతపై వివేకా హత్య కేసు

## నిందితుల సంచలన ఆరోపణలు




మిగతా 2లో...

అమరావతి, అక్టోబర్ 31(పల్నాటి సాక్షి): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి వేసిన పిటిషన్‌పై (శుక్రవారం) సీబీఐ కోర్టులో విచారణ జరిగింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో నిందితులు కౌంటర్లు దాఖలు చేశారు. వివేకా కుమార్తె సునీతారెడ్డి చేసిన వినతిని తిరస్కరించాలని కోరుతూ కోర్టులో నిందితులు కౌంటర్ వేశారు. సునీత దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని, తదుపరి దర్యాప్తు కోరడం వెనుక వ్యక్తిగత, రాజకీయ ఎజెండా రెండూ ఉన్నాయని నిందితులు పేర్కొన్నారు.

## పటేల్ కలలు సాకారం కోసమే సమైక్యత పరుగు: మాధవ్




మిగతా 2లో...

విజయవాడ,అక్టోబర్ 31(పల్నాటి సాక్షి) : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయవాడలో ర్యాలీ నిర్వహిం చారు. ఈరోజు (శుక్రవారం) ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ , ఇతర నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అమరావతి పనుల్లో జాప్యం వద్దు... గడువులోగా పూర్తి చేయాల్సిందే: సీఎం చంద్రబాబు

రానున్న రోజుల్లో దానిని భర్తీ చేసేలా వేగం పెంచాలని సూచించారు. కొన్ని నిర్మాణ సంస్థలు ఇంకా పూర్తిస్థాయిలో వర్క్ ఫోర్స్, మెషినరీని కేటాయించలేదని, అలాంటి సంస్థలు తమ పనితీరును వెంటనే మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇంకా 2,471 మంది రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, కొన్ని సాంకేతిక, రైతుల వ్యక్తిగత కారణాల వల్ల ఇవి పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే తాను రాజధాని రైతులతో సమావేశమవుతానని చంద్రబాబు తెలిపారు.

## ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం

ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు మధ్య నెలకొన్న వివాదం పరిష్కారమైంది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో సేవలను కొనసాగించేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి.గత కొంతకాలంగా తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఎన్టీఆర్ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో వైద్యం అందక అనేకమంది అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ప్రభుత్వం, ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను, డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన ప్రైవేటు ఆసుపత్రులు, ఎన్టీఆర్ వైద్య సేవలను పునరుద్ధరించడానికి అంగీకరించాయి. దీంతో రోగులు యథావిధిగా ఈ సేవలను వినియోగించుకునేందుకు మార్గం సుగమమైంది.

## సునీతపై వివేకా హత్య కేసు నిందితుల సంచలన ఆరోపణలు

నిందితులుగా ఉన్న ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఏ7 వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఏ8 కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఈ మేరకు న్యాయస్థానంలో కౌంటర్ దాఖలు చేశారు.

సునీతా రెడ్డి తనకు కావాల్సిన విధంగా దర్యాప్తు జరగాలని కోరుకుంటున్నారని.. ఇందుకు సీబీఐని పావుగా వాడుకోవాలని చూస్తున్నారని అవినాష్ అన్నారు. అలాగే సీబీఐ కూడా లొంగిపోయిందని కడప ఎంపీ.. కోర్టుకు తెలిపారు. పార్లమెంట్ సభ్యుడైన అవినాష్ రెడ్డిని నిందితుడిగా చేర్చడం ద్వారా సీబీఐ లొంగిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోందని నిందితులు కౌంటర్లో తెలిపారు. సునీతారెడ్డి నిర్దేశం మేరకు తదుపరి దర్యాప్తు చేపట్టి దస్తగిరి అప్రూవర్‌గా మారారని.. స్వేచ్ఛగా వదిలేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

## పటేల్ కలలు సాకారం కోసమే సమైక్యత పరుగు: మాధవ్

ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ... దేశాన్ని ఒక్కటిగా చేసిన మహనీయుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు. ఆయన కలలు సాకారం చేసేలా ఆయన జయంతి రోజు సమైక్యత పరుగు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ తొలి హోమ్ మినిస్టర్‌గా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కారణంగా భారతదేశమంతా సమైక్యంగా ఉందన్నారు. స్వేచ్ఛతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఆయన 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పటేల్‌ను స్మరిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

## పాండురంగ స్వామి ఉత్సవాలు.. పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి

ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి దంపతులతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఆపద కాలంలో జగన్ వ్యాఖ్యలు అర్ధరహితం..

అమరావతి, అక్టోబర్ 31: రాష్ట్రంలో విధ్వంసం జరిగితే చూసి ఆనందించాలన్నదే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పంథా అని పొన్నూరు ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అతను అనుకున్న విధ్వంసం జరగలేదనే బాధ జగన్‌లో ఉందన్నారు. మోంథా తుపానును ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కోవడం చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ఆపద సమయంలో ప్రభుత్వానికి- ప్రజలకు మధ్య వారధిగా ఉండాల్సిన జగన్ చేసే వ్యాఖ్యలు అర్ధరహితమన్నారు. జగన్ చేసే వ్యాఖ్యలు రాజకీయ లబ్ది కోసమే అని ఆరోపించారు. బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చుని జగన్ చేసే వ్యాఖ్యలు ఎవరూ నమ్మరని తెలిపారు.

# మెట్టలో ‘పత్తి’కు విపత్తు..

- తుఫానుకు 150 హెక్టార్లలో పంట నష్టం
- దెబ్బ తిన్న పత్తి పంట పరిశీలించిన శాస్త్రవేత్తలు
- నష్టాన్ని తగ్గించేందుకు నివారణ చర్యలు చేపడుతున్నాం..
- మండల వ్యవసాయ అధికారిణి అమృత



ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాను ప్రభావం పత్తి రైతుపై పడింది.మెట్టలో విస్తారంగా సాగయ్యే తెల్ల బంగారం భారీ వర్షాలకు తెల్లబోయింది.150 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లింది. ఎకరానికి రూ.20 వేల పైన పెట్టుబడి పంచుతుంది.పిందే దశలో ఉన్న తోటలు సస్యరక్షణ చర్యలతో కోరుకున్న కోతకు సిద్ధంగా ఉన్న తోటలు అక్కడకు రావని ధర్మవరంకు చెందిన రైతు గోపి తెలిపారు.పత్తి ధర మార్కెట్ మరియు రకాన్ని బట్టి మారుతుంది, సగటు ధర క్వింటాల్‌కు రూ.7వేలు



పెట్టి దిగుబడి చేతికి వస్తుందని దశలో పత్తి చిత్తవడంతో 600 మంది రైతులు విలవవిలా డుతున్నారు.చాలాచోట్ల పత్తి దిగుబడికి సిద్ధంగా ఉంది.కాయలతో ఉన్న పత్తి కుళ్ళిపోవడం దిగుబడి దూదిని ఇవ్వాల్సిన కాయలు తడిసిపోయి మొలకలు రావడం అంటే పరిస్థితులు పలుచోట్ల కనిపిస్తున్నాయి.పలుచోట్ల దూది తడిసిపోవడంతో ధర పలకదని రైతులు వాపోతున్నారు.మెట్ట ప్రాంతంలో వరి తర్వాత పత్తిని ఎక్కువగా సాగు చేస్తారు.గులాబీ పురుగు తదితర తెగుళ్ల బారిన తట్టుకుని దిగుబడికి సిద్ధంగా ఉందనుకుంటే ప్రకృతి కన్నెర చేసిందని రైతుల వాపోతున్నారు.మొంథా తుఫాన్ వల్ల గాలులకు వరిచేలు చాపలాపరచుకోగా కోలుకోవడానికి కొంత టైం పడుతుంది.పత్తికి మాత్రం మొక్కలు విరిగిపోవడం పిందెలు రాలిపోవడం వంటి నష్టం వాటిల్లింది.ఈ పరిస్థితి ప్రతిపాడు మండలం ధర్మవరం, ఒమ్మంగి, శరభవరం, పితాపురం,గొల్లప్రోలు మండలాల్లో ఉంది.అన్ని సానుకూలంగా ఉంటే పత్తి లాభాలను ఉంది. నాణ్యమైన పత్తికే ఈ ధర లభిస్తుంది.తడిసి ఆరబెట్టిన పత్తిని మార్కెట్ చేయడమూ కష్టమేనని రైతులు చెప్తున్నారు.

**పత్తి పంటను పరిశీలించిన ఎన్జీరంగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు..**

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రత్తి పంట పొలాలను



మండల వ్యవసాయ అధికారి జోకా అమృత ఆధ్వర్యంలో ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి ఏఆర్ఎస్ పెద్దాపురం నుంచి శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించడం జరిగింది. పత్తి పంటలో కాయకుళ్ళు తగ్గించడానికి కాపర్ ఆక్సిక్లోరైడ మూడు గ్రాములు లీటర్ నీటికి, స్టెప్టోస్ సైక్లిన్ 0.1 గ్రామ్, ఒక లీటర్ నీటికి కలిపి కోమ్మలు, పచ్చటికాయలు తడిసేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులకు మనోకజబ్ 3 గ్రామ్/1 లీటర్ కలిపి పిచికారి చేయ చేయాలని తెలియజేశారు. ఎం. రామభద్రరాజు ప్రిన్సిపాల్ సేన్టెస్టు. ఐ సుధీర్, శాస్త్రవేత్త సహాయ వ్యవసాయ సంచాలకులు జి. శ్రీనివాస్ ,ధర్మవరం రైతు సేవా కేంద్ర సిబ్బంది. రైతులు హాజరయ్యారు.

## రోడ్ల మరమ్మతులలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, అక్టోబర్ 31 (పల్నాటి సాక్షి): జిల్లాలో జరుగుతున్న రోడ్ల మరమ్మతు పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.

సూర్యాపేట%-%దంతాలపల్లి రహదారిలో సూర్యాపేట పట్టణ పరిధిలోని కుడకుడ వద్ద గుంటలు ఏర్పడటంతో వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుందనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో కలెక్టర్ గురువారం ఆర్ అండ్ బి శాఖ అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దీననుసరించి శుక్రవారం ఉదయం నుండి మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్వయంగా రహదారిని పరిశీలించి, పనుల నాణ్యతను పరిశీలించారు. పనులు స్థిరంగా, నాణ్యతతో చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

## పరిశుభ్రత పట్టని కార్యాలయాలు



నల్లమాడ, అక్టోబరు 31(పల్నాటి సాక్షి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. మండల స్థాయి కార్యాలయాలన్నీ ఈ ఆవరణంలోనే ఉన్నాయి. దీంతో అన్ని శాఖల అ?ధికారు లు ఇక్కడికి రోజూ వచ్చి పోతుంటారు. అదేవిధంగా ప్రతి నెలా మూడో వారం ఉద్యోగులందరూ. కార్యాలయాల పరిసరాలతో పాటు, గ్రామాలలో స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ భారత కార్యక్రమాన్ని చేపట్టి, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. అయితే వారి కార్యాలయాల చుట్టూ ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి, అందులో నడవడా నికి కూడా ఇబ్బందికరంగా ఉంది. ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదు. అయితే తరచూ ఎక్కడో ఒక చోట స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛభారత కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పే అధికారులు తమ కార్యాలయాల వద్ద పరిస్థితిని ముందు చక్కదిద్దితే ఆదర్శంగా ఉంటుంది కదా అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవర ణంలోనే ఎమ్మార్సీ, హౌసింగ్, ఉపాధి హామీ, రైతు సేవా కేంద్రం, వెలుగు, వ్యవసాయం కార్యాలయాలు, రెండు గ్రామ సచివాలయాలు ఉన్నాయి. ఈ కార్యాలయాల వెనుక భాగంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి అడవిని తలపిస్తున్నాయి. అందులో పగటి పూటే పాములు తిరుగుతుండడం అధికారులే చాలా సార్లు చూశారు. కానీ ఆ పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం ఎవరూ చేయలేదు. ఎంపీడీఓ కార్యాలయం చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించే ప్రయత్నం చేయకపోవడం శోచనీయమని ప్రజలంటున్నారు. చీకటి పడ్డాక ఆ ఆవరణంలోకి వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అ?ధికారు లు స్పందించి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్

– కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు ఘన సన్మానం



కాకినాడ జిల్లా / జగ్గంపేట అక్టోబర్ 31: పల్నాటి సాక్షి ప్రతినిధి స్థానిక గోకవరం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డీ చెన్నారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ను ఘన సన్మానం నిర్వహించి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చెన్నారావు మాట్లాడుతూ జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు నాలుగు సంవత్సరాల పాటు సి పి డి సి కమిటీ సభ్యుడిగా సేవలు అందించిన కొండబాబును మా కాలేజీ తరఫున సన్మానం నిర్వహించామని అదేవిధంగా ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేస్తూ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సేవలందిస్తున్న శుభ తరుణంలో ఈ యొక్క సన్మానం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాలకుర్తి సురేష్, మానేపల్లి రాజేష్, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు వై వీర నాగేశ్వరరావు, కే పార్వతి, జి వీరబాబు, సిహెచ్ బాలరాజు, డాక్టర్ జి సురేష్, వై గోపాలకృష్ణ, వై శివ గణేష్, బోదిరెడ్డి చక్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# 2కే రన్ ను జెండా ఊపి ప్రారంభించిన డీఎస్పీ జి.చెంచు బాబు.





పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి తిరుపతి జిల్లా నాయుడుపేట సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం వారోత్సవాల ముగింపు కార్యక్రమాలను పురస్కరించుకొని శుక్రవారం 2కె రన్ ను డి ఎస్ పి చెంచు బాబు,పురపాలక సంఘం కమిషనర్ ఫజులుల్లా, మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం చేతుల మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద జెండాఊపి ప్రారంభించారు.అలాగే ముందుగా అధికారులు ప్రతిజ్ఞ చేపట్టారు..కార్యక్రమంలో పాల్గొన్న సిఐలు సంగమేశ్వరరావు, బాబి,ఎస్ఐలు నాగరాజు, ఆదిలక్ష్మి, శ్రీకాంత్, పిఎస్ఐ భానుప్రసన్న మరియు పోలీస్ సిబ్బంది, పురపాలక సంఘం సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# దుమ్ము కొట్టుకుపోతున్న నాయుడుపేట పట్టణ వీధులు పట్టించుకోని అధికారులు



పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్ల తో పాటు వీధి రోడ్లు సైతం దుమ్ముకొట్టుకుపోతున్నాయి. దీనితో ఆయా మార్గాల వెంట వెళ్లే ప్రజలు,పాదచారులు,ద్విచక్ర వాహన చోధకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.మొంథా తుఫాన్ ప్రభావంతో పట్టణంలోని వీధుల్లో బురద పేరుకుపోయిన విషయం తెలిసిందే.కాగా గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండ కాస్తుంది.దీనితో ఆయా మార్గాల్లో వాహనాలు నడుస్తున్నడంతో దట్టమైన దుమ్ము వ్యాపిస్తుంది. దట్టమైన దుమ్ములో ప్రయాణిస్తున్న వాహన సాధకులు ప్రమాదాలకు గురవుతున్నారు. కళ్ళు కనబడనంత దుమ్ము వ్యాపిస్తుండడంతో పాదచారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.పట్టణంలోని పాత ట్రెజరీ గాంధీ పార్కు వెనుక ఉన్న రోడ్లు పై సెజ్ కు వెళ్లే భారీ వాహనాల కారణంగా దట్టమైన దుమ్ము వ్యాపిస్తుంది. ఈ మార్గం వెంట వెళ్లే వారి బాధలు వర్ణనాతీతం.ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లపై పేరుకుపోయిన దుమ్మును తొలగించి పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# పోలీసుల రక్తదాన శిబిరానికి విశేష స్పందన పోలీసులు , విద్యార్థులు రక్తదాతలు




పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది, ఈ రక్తదాన శిబిరాన్ని డి.ఎస్.పి చెంచుబాబు చేతులు మీదుగా ప్రారంభించారు, ఈ రక్తదాన శిబిరం లో సి ఐ మురళీకృష్ణ రక్తదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారు, అలాగే సి ఐ తో పాటు ఎస్సై లు, పోలీస్ సిబ్బంది ,విద్యార్థులు , విద్యార్థినులు, యువకులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా వచ్చి రక్తాదనం చేయడం జరిగింది, స్థానిక ఎస్సై బ్రహ్మనాయుడు అద్వర్యం లో ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ డాక్టర్ రమేష్ కూడా పాల్గొన్నారు.

# వుడవల్లి వారి గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 31: పల్నాటి సాక్షి ప్రతినిధి గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వుండవల్లి చందు గారి నూతన గృహప్రవేశం నకు హాజరైన జగ్గంపేట శాసన సభ్యులు, టీటీడీ బోర్డు మెంబెర్ జ్యోతుల నెహ్రూ, అనంతరం చందు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ వుండవల్లి వీర్రాజు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు కు కొత్తదనాన్ని పరిచయం చేయాలంటే అది కందిరవిశంకర్ గ్రూపుకే సాధ్యం.

– రవి ప్రియ మాల్ లో ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ప్రారంభించిన

– ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్.

– నిర్వాహకులకు అభినందనలు.






ఒంగోలు అక్టోబర్ 31.పల్నాటి సాక్షి ఒంగోలుల్లో ఏదైనా కొత్తదనాన్ని పరిచయం చేయాలంటే అది ఒక్క కంది రవిశంకర్ కు మాత్రమే సాధ్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు అన్నారు. ఒంగోలు రవి ప్రియ మాల్ లో కంది రవిశంకర్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఒంగోలు నూతనంగా ఏర్పాటు చేసిన ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రారంభించి నిర్వాహకులైన కంది సాయినాథ్ కంది విష్ణువెూహన లను అభినందించారు.ప్రారంభించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఒంగోలు ప్రజలకు ఏదో ఒక కొత్తదనాన్ని పరిచయం చేసేందుకు కంది రవిశంకర్ %డ%ఫ్యామిలీ ముందుంటారని తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటాడని వాటి వల్లే ఒంగోలు నగరానికి కార్పొరేట్ కళ వస్తుందని పేర్కొన్నారు. తాజాగా ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఇక్కడ స్థాపించడం మంచి శుభ పరిణామం అన్నారు. చిన్నపిల్లలతో పాటు పెద్ద వాళ్ళు కూడా సరదాగా ఎంజాయ్ చేసేందుకు ఎన్నో అద్భుతమైన గెమింగ్స్ ఏర్పాటుచేసారని అన్నారు. ఏపీలో ఎక్కడా లేని విధంగా అనేక ఆటలకు సంబంధించిన ఆర్టికల్స్ ఇక్కడ ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు.రవిశంకర్ గ్రూప్స్ యండి కంది రవిశంకర్ మాట్లాడుతూ అనేక రకాలైన గేమ్స్ తోపాటు చిన్న పిల్లల బర్తడే లు చేసుకోవాలంటే ఇది అనువైన ప్లేస్ అని, అతి తక్కువ ఖర్చుతో ఇక్కడ చక్కగా పిల్లల బర్త్డేలు చేసుకోవచ్చని అన్నారు. ఇక్కడ బిగ్గెస్ట్ బంపర్ కార్ జోన్, ఫ్యామిలీ వర్చువల్ రియాలిటీ జోన్, బర్త్డే పార్టీ జోన్ ఇంకా అనేక రకమైన అంశాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. ఎప్పటినుండో తన వ్యాపార అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కు సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఫన్ఫినిటీ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్,ఉడా చైర్మన్ షేక్ రియాజ్తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. నగర కార్పొరేషన్ చైర్మన్ గంగాడ సుజాత, పి డి సి సి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య మండవ మురళీకృష్ణ ఫన్ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఫౌండర్ సీఈవో కంది సాయినాథ్, ఫన్ఫినిటీ గేమింగ్ వరల్డ్ డైరెక్టర్ కంది విష్ణు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధిగ్రస్తులకు ఏపీ స్టేట్ లెప్ర సొసైటీ వారి సేవలు అభినందనీయం




బాపట్ల పల్నాటి సాక్షి (అక్టోబర్– 31) బాపట్ల పట్టణంలోని 1వ వార్డు బేతనీ కాలనీ ఇటీవల కురిసిన భారీ వర్షాలు మరియు మోంతా తుఫాన్ ప్రభావం వలన ఆశ్రయం కోల్పోయిన బేతనీ కాలనీ లోని కుష్టి వ్యాధిగ్రస్తులకు ఏపీ స్టేట్ లెప్ట్ రా సొసైటీ వారి సహకారంతో బ్రెడ్ బిస్కెట్ ప్యాకెట్స్ వాటర్ బాటిల్స్ పాల ప్యాకెట్లను కాలనీలోని 135 మంది కుష్టి వ్యాధిగ్రస్తులకు బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేసి ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లెప్ట్ రా సొసైటీ వారు కుష్టి వ్యాధిగ్రస్తులకు చేయుచున్న సేవలను అభినందించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ కృష్ణారెడ్డి మరియు సచివాలయ సిబ్బంది కాలనీ పెద్దలు పాల్గొన్నారు

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు




కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి, (అక్టోబర్ 31) బాపట్ల జిల్లా కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో లంకకాల్వ కట్టపై ఉంటున్న ఒక వృద్ధ మహిళకు 10 కేజీలు బియ్యంను ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,హైదరాబాద్ సుభాని, షేక్ ఇబ్రహీం, షబ్బీర్,తాడికొండ వెంకట్,కట్టా శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారులి

# ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు







బాపట్ల పల్నాటి సాక్షి,(అక్టోబర్ 31)బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 10 ఆంధ్ర గర్ల్స్ బేటాలియన్ ఎన్ సి సి గుంటూరు ఆదేశాలమేరకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యం సహకారంతో బాపట్ల ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ హరిత మరియు ఎన్సీసీ కేర్ టేకర్ నవబాను ఐకత దినోత్సవ వేడుకలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎన్సిసి క్యాడేట్స్ చీల్ రోడ్డు సెంటర్ వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఐక్యమత్యమే మహాబలం అని ఐక్యత దినోత్సవం గురించి బాపట్ల ప్రజలకు ఎన్సిసి క్యాడేట్స్ తెలియజేశారు. అందరూ కలిసి ఐకమత్యంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగా కళాశాలలో పోస్టర్స్ ప్రదర్శన మరియు ఉపన్యాసాల పోటీలు జరపడం జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన గొప్పతనం గురించి ఎన్ సి సి క్యాడేట్స్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఐ హరిత, ఎన్సిసి కేర్ టేకర్ నావభాను, మరియు ఇతర అధ్యాపకులు ఎన్సీసీ క్యాడేట్స్ పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళు అందించాలని అర్జీ పెట్టిన - జనసేన మండల అధ్యక్షులు మరియూ కార్యవర్గం

– దేవీపట్నం మండల పర్యాటలో ఎమ్మెల్యే శ్రీమతి శిరీషదేవి



రంపచోడవరం /పల్నాటి సాక్షి రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి ద్వారా గౌరవ ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ కి తెలియచేయాలని వినతి. దేవీపట్నం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చారపు వెంకటరాయుడు మాట్లాడుతూ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు మండలాల్లో దేవీపట్నం మండలం కూడా ప్రధానమైన మండలం అయితే సుమారు 44 గ్రామాల్లో గల గిరిజన మరియు గిరిజన ఇతరులను పునరావాస కేంద్రాలకు గత వైసీపీ ప్రభుత్వం లో బ్యాక్ వాటర్ కారణంగా బలవంతంగా రావాల్సి వచ్చింది అయితే గోకవరం మండలం జగ్గంపేట నియోజకవర్గం కృష్ణుడు పాలెం పంచాయితీ పునరావాస కాలనిలో గిరిజనతరులు సుమారు ఆరు పంచాయితీల వారు వచ్చియున్నారు ఈ కాలనీ నుంచి చదువుకోవటానికి కాలనీ నుంచి జూనియర్ కళాశాలకు సుమారు మూడు నుంచి నాలుగు కిలోమీటర్లు దూరం ఉంటుంది విద్యార్థి విద్యార్చులు నడుచుకుని వెళ్లి వస్తున్నారు చాలా ఇబ్బందులు పడుతున్నారు అలానే దేవీపట్నం మండలంలో ఇందుకూరుపేట చుట్టుపక్కల గిరిజనులకు పునరావాస కాలనీలను నిర్మించారు అయితే పాఠశాలకు మరియు కళాశాలకు నాలుగు నుంచి ఏడు కిలోమీటర్లు నడుచుకుని లేదా లిఫ్ట్ లమీద వస్తున్నారు అని మీకు తెలియచేయునది అలానే రంపచోడవరం నియోజకవర్గ గిరిజన గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు దూరన్ని బట్టి గతంలో టీడీపీ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను ఇవ్వటం జరిగింది కాలం గడిచేకొద్ది ఆ పద్ధతిని పక్కన పెట్టేసారు కాబట్టి దేవీపట్నం మండలంలో గల గిరిజన మరియు గిరిజనేతర విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ద్వారా సైకిళ్లను పంపిణి చేయవలసినదిగా మర్యాదపూర్వకంగా మిమ్ములను కోరుకుంటున్నాము అని తెలియచేసారు.. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు కర్రి మహేష్ నాయుడు,ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు, సీనియర్ నాయకులు మట్టా సందీప్ నాయుడు, ఐనవిల్లి భద్రం,కోండ్ల సురేష్ రెడ్డి,పి.న్మూర్తి,తాటి రాజేష్,కుంజ చింటూ,మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు పోలీసు శాఖ వారి అధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా,,కామినేని శ్రీనివాస్



కైకలూరు౹ పల్నాటిసాక్షి ప్రతినిధి ఈ రోజు అనగా 31/10/2025 శుక్రవారం గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా,, కామినేని శ్రీనివాస్ ఏలూరు జిల్లా కైకలూరు మండలం కైకలూరులో సీతారామ కళ్యాణమండపం నందు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా కైకలూరు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ఏలూరు డిఎస్పి శ్రావన్ కుమార్ తో కలిసి ప్రారంభించి సందర్శించారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు అన్ని శాఖల కన్నా చాలా కీలకమైన శాఖ పోలీస్ శాఖ ఎన్నో త్యాగాలు చేస్తూ మన కోసం మన కుటుంబాల కోసం గస్తీకాస్తుంటారు. ప్రాణాలు పణంగా పెట్టి సమాజంలో పోలీసులు సరిహద్దుల్లో ఆర్మీ సిబ్బంది కుటుంబాలను సైతం విడిచిపెట్టి మన కోసం విధులు నిర్వహిస్తూ ఉంటారు. అలాంటి వారికి మరియు వారి కుటుంబాలకు మనం బాసటగా నిలవాలని అన్నారు. ఈ నెల 27, 28 తేదీలలో సంభావించిన మొంథా తుఫాన్ లో పోలీస్ సోదరుల విధులు నిర్వహించిన తీరు ప్రశంసనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువత పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కలిదిండిలో పునరావాస శిబిరాలలో ఉన్న వారికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్



కైకలూరు పల్నాటి సాక్షి ప్రతినిధి ఈరోజు అనగా శుక్రవారం కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి లో మొంథా తుఫాన్ కారణంగా అభాగ్యులైన పేద కుటుంబాలకు జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్నటువంటి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులైన కందిపప్పు ఒక కిలో మంచి నూనె ఒక కిలో పంచదార ఒక కిలో బంగాళదుంప ఒక కిలో ఉల్లిపాయలు ఒక కిలో చొప్పున ఒక్కొక్క కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కలిదిండి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి నాని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంద్రాజు శ్రీనివాసరావు కోరుకొల్లు నీటి సంఘం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పేటేటి సత్యనారాయణ మాజీ జెడ్పిటిసి నున్న రమాదేవి మరియు ఎన్డీఏ కూటమి నాయకులు మండల అధికారులు పాల్గొన్నారు

## కోరుకొల్లులో మొంథా తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన కూటమి నాయకులు



కైకలూరు పల్నాటి సాక్షి ప్రతినిధి ఈ రోజు అనగా శుక్రవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కోరుకొల్లులో సర్పంచ్ బట్టు లీలా కనకదుర్గ మరియు మాజీ ఎంపీపీలు చెన్నంశెట్టి మురళీకృష్ణ వలవల రామారావుతో కలిసి మొంథా తుఫాన్ కారణంగా అభాగ్యులైన పేద కుటుంబాలకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్నటువంటి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులైన కందిపప్పు ఒక కిలో మంచి నూనె ఒక కిలో పంచదార ఒక కిలో బంగాళదుంప ఒక కిలో ఉల్లిపాయలు ఒక కిలో చొప్పున ఒక్కొక్క కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కేసిరెడ్డి శ్రీరామకృష్ణ మాజీ ఆత్మ చైర్మన్ చెన్నంశెట్టి శ్రీనివాస్ బట్టు మహేష్ కైకలూరు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నున్న సుబ్రహ్మణ్యం మొగనాటి రాజేష్ వలపల రాజేష్ మామిడిశెట్టి శివన్నారాయణ నల్లిపోయిన భోగేశ్వరావు వీఆర్వో రవికుమార్ వీఆర్ఏలు నాగలక్ష్మి చిట్టిబాబు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

## మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేపట్టిన ఎమ్మెల్యే సత్యప్రభ





ఏలేశ్వరం,(పల్నాటి సాక్షి): కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ బి రాజేంద్ర రావు,రెవెన్యూ,పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మత్స్యకారుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మొంథా తుఫాన్ కారణంగా వారం రోజులపాటు మత్స్యకారుల చేపల వేటకు అంతరాయం ఏర్పడ్డ నేపద్యంలో కూటమి ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలిచింది.ఏలేశ్వరం మండల పరిధిలో సుమారు 410 మంది మత్స్యకారులకు ఒకొక్కరికి 50 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అందజేశారు. వేటకు వెళ్లి ప్రాణాల కోల్పోయిన కుటుంబాలకు చెక్కులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ముంథా తుఫాన్ ప్రభావంతో పలు కుటుంబాలకు నష్టం వాటిల్లిందని అన్నారు.ముఖ్యంగా మత్స్యకారులు వారం రోజులపాటు ఉపాధి లేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు.వారి కష్టాలను గుర్తించి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్,తహాసిల్దార్ కుసరాజు,యంయస్ఓ కె రవి,మండల టిడిపి అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,ఎండగుండి నాగబాబు,కోణాల వెంకటరమణ,రాయుడు,వైబోగుల సుబ్బారావు,నాయకులు బుగత శీను,కర్రోతు గాంధీ,నూకతాటి ఈశ్వరుడు,పలివెల శ్రీనివాస్,జిగటాపు సూరిబాబు,పెంటకోట శ్రీధర్,తదితర కూటమి నాయకులు, అధికారులు,మత్స్యకార కుటుంబాలు పాల్గొన్నారు.

## శ్రీ భవ్య రమటాలజీ అర్థరైటస్ హాస్పిటల్ నూతన ప్రారంభం



ఒంగోలు అక్టోబర్ 31.పల్నాటి సాక్షి ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వెంకటరమణ హాస్పిటల్ పక్కన శ్రీ భవ్య రమటాలజీ %డ% అర్థరైట్ స్ హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, పి.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, మరియు కమ్మ సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ పాల్గొని రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఒంగోలు ప్రాంతంలో ఒంగోలు ప్రాంతంలో కిమ్స్ హాస్పిటల్ లో మాత్రమే అర్థరైట్ స్ అందుబాటులో ఉన్నారని,శుక్రవారం ప్రత్యేకంగా డాక్టర్ చింతల భవ్య రమటాలజీ – అర్థరైట్స్ క్లినిక్ ప్రారంభించడం సంతోషంగా ఉందని, డాక్టర్ భవ్య హైదరాబాద్ యశోద హాస్పటల్లో అనుభవజ్ఞులైన ఒంగోలులో ప్రత్యేకంగా ప్రారంభించడం సంతోషంగా ఉందని,రమటాలజీ – అర్థరైట్ స్ ఎవరికైనా ఇబ్బంది వస్తే విజయవాడ, హైదరాబాద్ వెళ్లకుండా ఒంగోలోని ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేయటం ఒంగోలు ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ గా ఢిల్లీలో చదువుకొని హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో రమటాలజీ – అర్థరైట్ స్ అనుభవజ్ఞులైన శ్రీ భవ్య శుక్రవారం ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు చేతుల మీదుగా హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో రమటాలజీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని వారు హైదరాబాదు విజయవాడ వెళ్లి తీసుకోవడం జరుగుతుందని, ఇప్పుడు మన ఒంగోలులో ప్రజలకు మంచి సేవ చేయాలనేటువంటి ఉద్దేశంతో డాక్టర్ భవ్య ఏర్పాటు చేశారని తెలియజేశారు. డాక్టర్ చింతల భవ్య మాట్లాడుతూ శ్రీ భవ్య హాస్పిటల్ రమటాలజీ – అర్థరైట్ స్ క్లినిక్ ప్రారంభోత్సవానికి నాకు సహకరించినటువంటి మన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు కి,పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో రెండు సంవత్సరాలు పనిచేశానని, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు అక్కడికి ఎక్కువగా వచ్చే వారిని వారికి సరైనటువంటి ట్రీట్మెంట్ అందక ఎన్నో ఇబ్బందులు పడేవారిని, ఒంగోలులో ఫస్ట్ స్టేజి లో ఉన్నప్పుడే ట్రీట్మెంట్ కరెక్ట్ గా చేసినట్లయితే చివరి స్టేజి వరకు పేషెంట్లు ఎవరు వెళ్లరని అందు నిమిత్తం ఒంగోలులో ప్రారంభించామని ఆమె తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఒంగోలు పరిసర ప్రాంతాల ప్రజలు యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమాటి శ్రావణ్, కమల నర్సింగ్ హోమ్ డాక్టర్ కమల, ఆర్థోపెటిక్ వైద్య నిపుణులు విజయ రాఘవరావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి జాలాది మణిబాబు, తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు బండారి మదన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ తూమాటి శ్రావణ్ డాక్టర్ భవ్య దంపతులు కలసి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు కు పుష్పగుచ్చాలు అందజేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు




బాపట్ల పల్నాటి సాక్షి (అక్టోబర్ – 31): భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏక్తా దివస్ (జాతీయ సమైక్యత దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి పూర్తి ఎప్పటికీ మరువలేనిది అన్నారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ జెండాఊపి రన్ ఫర్ యూనిటీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతంలో ప్రజలకు ధైర్యం చెబుతున్న కూటమి నాయకులు



బావట్ల వల్నాటి సాక్షి (అక్టోబర్ – 31): బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం 34 వార్డు దర్శి పెద్ద మస్తాన్ నగర్ ఏరియాలో తుఫాన్ కారణంగా నీట మునిగిన ప్రాంతాలను మరియు ఇళ్లల్లోకి నీళ్లు వెళ్లిన ప్రాంతాలను పరిశీలించి బాధితులని పరామర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసి కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చి వీలైనంత త్వరగా ఈ నీటిని మొత్తం తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్న స్టేట్ నాటక అకాడమీ డైరెక్టర్ ఆంధ్రేయ, 34 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గవిని హరిబాబు మరియు 20వ సచివాలయ అడ్మిన్ గోపి తదితరులు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వేడుకలు




బాపట్ల పల్నాటి సాక్షి (అక్టోబర్ –31) బాపట్ల పట్టణం లో శ్రీ ఛత్రపతి శివాజీ స్మారక సేవా సమితి వారి ఆధ్వర్యంలో భారీస్థాయిలో జరిగిన భారత్ ఏక్తా ర్యాలీ లో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు బాపట్ల పట్టణం లో ఇంత పెద్ద ఎత్తున భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి సందర్భంగా భారీస్థాయిలో భారత్ ఏక్తా ర్యాలీ నిర్వహించటం సంతోషదాయకం అని రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు తెలియ జేశారు. బాపట్ల పట్టణం లోని మున్సిపల్ హై స్కూల్ నుండి టౌన్ హాల్ వరకు జరిగిన ర్యాలీని బాపట్ల శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించగా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సమాజసేవకులు, అనేక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాపట్ల పట్టణంలో భారత్ ఏక్తా ర్యాలీ సందర్భంగా తిరంగా జెండాలు చేతబూని, భారత్ మాతకు జై నినాదాలతో హోరెత్తించారు. టౌన్ హాల్ ప్రాంగణంలో జరిగిన సభలో బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, మోహన్, నాళం నరేష్ , కోక్కిలిగడ్డ శ్రీనివాస్, బుర్లె రత్తయ్య, కొండా అనిల్ పలువురు వ్యక్తులు ప్రసంగించారు.

# కుష్టి వ్యాధిగ్రస్తులకు ఏపీ స్టేట్ లెప్ర సొసైటీ వారి సేవలు అభినందనీయం



బాపట్ల పల్నాటి సాక్షి (అక్టోబర్– 31): బాపట్ల పట్టణంలోని 1వ వార్డు బేతనీ కాలనీ ఇటీవల కురిసిన భారీ వర్షాలు మరియు మొంతా తుఫాన్ ప్రభావం వలన ఆశ్రయం కోల్పోయిన బేతనీ కాలనీ లోని కుష్టి వ్యాధిగ్రస్తులకు ఏపీ స్టేట్ లెఫ్ట్ రా సొసైటీ వారి సహకారంతో బ్రెడ్ బిస్కెట్ ప్యాకెట్స్ వాటర్ బాటిల్స్ పాల ప్యాకెట్లను కాలనీలోని 135 మంది కుష్టి వ్యాధిగ్రస్తులకు బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేసి ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లెఫ్ట్ రా సొసైటీ వారు కుష్టి వ్యాధిగ్రస్తులకు చేయుచున్న సేవలను అభినందించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ కృష్ణారెడ్డి మరియు సచివాలయ సిబ్బంది కాలనీ పెద్దలు పాల్గొన్నారు

# వేమవరప్పాడు లో తుపాను భాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణి



కైకలూరు ౦ పల్నాటి సాక్షి ప్రతినిధి ఈరోజు కైకలూరు నియోజకవర్గం వేమవరప్పాడు గ్రామంలోని తుఫాన్ బాధితులను పరామర్శించి,పునరావాస కేంద్రాల్లోని నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కేజీల బియ్యం, అందజేశారు ఈ కార్యక్రమం లో కైకలూరు నియోజకవర్గం టీడీపీ నాయకులు శ్రీ బోయిన గోవర్ధన గారు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు బోడావుల వసంత రావు గారు ఎన్డీఏ నాయకులు, విఆర్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎదకూరపాడులో ఏఐటియుసిహౌ 106వ వ్యవస్థాపక దినోత్సవ పతాక ఆవిష్కరణ



పెదకూరపాడు పల్నాటిసాక్షి కార్మికహౌ చట్టాలను సక్రమంగా అమలు చేయాలనిహౌ పఠాన్ నాగులు మీరా శుక్రవారం అన్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడులో హమాలీల్ గోడం వద్ద ఏఐటియుసిహౌ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగాహౌ ఏఐటియుని అరుణ వథకాన్ని ఆవిష్కరించారు.ఈసందర్భంగా నాగులు మీరా మాట్లాడుతూ స్వతంత్రం రాకముందు ఏఐటియుసి నాయకులు పోరాట ఫలితంగా అనేక కార్మిక చట్టాలు వచ్చినాయి అన్నారు దేశ స్వతంత్ర పోరాటంలో ఏఐటీయూసీ విరోచితంగా పోరాటం చేసిందన్నారు నేటి పాలకులు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ 29 కార్మిక చట్టాలను తీసివేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారన్నారు వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలన్నారు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలన్నారు ఈ కార్యక్రమంలో హమాలీల్ సంఘం నాయకులు తేల ప్రసాదు సుధాకర్ రతన్ రాజు ఏడుకొండలు చిన్ని శేఖర్ యాకోబు శివ కోటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరంగా కొనసాగుతున్న తిరువూరు హెల్పింగ్ హ్యాండ్స్ రక్తదాన కార్యక్రమాలు




పల్నాటి సాక్షి ప్రతినిధి/తిరువూరు యన్ టీ ఆర్ జిల్లా తిరువూరు హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోంది. ఇటీవల ఏలూరు జిల్లా చింతలపూడి మండలం శివాపురం గ్రామానికి చెందిన దుబ్బాకు నాగమణి గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం తిరువూరు జాబిల్లి తల్లి పిల్లల ఆసుపత్రిలో చేరగా, అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైందని డాక్టర్ కొడాలి శ్రీనివాస్ బహుదూర్ తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు వెంటనే స్పందించారు. తిరువూరు పట్టణానికి చెందిన సభ్యుడు జి.వి. నాగేశ్వరరావు క్షణాల్లో ముందుకొచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. నాగమణి కుటుంబ సభ్యులు హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులకు మరియు రక్తదాత జి.వి. నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజ సేవలో గ్రూప్ చేస్తున్న నిస్వార్థ సేవలను ప్రశంసించారు. డాక్టర్ కొడాలి శ్రీనివాస్ బహుదూర్ కూడా హెల్పింగ్ హ్యాండ్స్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మద్దిబోయిన నరేష్, పరిపూర్ణ బాలల ఆశ్రమం నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు (అభి), ఆళ్ళ నారాయణ, మర్సకట్ల దిలీప్, బొందల దిలీప్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, డాక్టర్ కొడాలి శ్రీనివాస్ బహుదూర్, సాల్మన్, కనపర్తి శ్యామ్, మంకెన రామకృష్ణ పాల్గొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుల ఈ సేవా కార్యక్రమం తిరువూరు యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

# వైయస్సార్సీపి నాయకురాలు బుజ్జి మృతి పార్టీకి తీరంలోటు




బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకురాలు కట్టుపల్లి బుజ్జి మృతి చెందినారు. బుజ్జి మృతి చెందడం బాధాకరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరాల వెంకట సురేష్ తెలిపినారు. బుజ్జమ్మ మృతి దేహానికి ఘన నివాళులర్పించినారు.. బుజ్జమ్మ మృతికి గల కారణాలను ఆమె కుమారుడు సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయింది అన్నారు. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోన రఘుపతి బుజ్జమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు. అనంతరం మృతురాలి కుమారుడు సుబ్బారావుకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొంతు కోలు ఏ కాబు, ఏపూరి ఏసుబాబు, బంగారయ్య, మాజీ సర్పంచ్ ఏపూరి పురుషోత్తం చౌదరి గాలిమార్క్ ఇసాక్ బొలిమేర శశి మద్దాల జాన్ గాలి గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవం పోటీలు..



వేటపాలెం పల్నాటి సాక్షి అక్టోబర్ 31, వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలు నిర్వహించినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి. వేణుగోపాలరావు తెలియజేశారు. రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు, బాపట్ల డిఇఓ సూచనల మేరకు వేటపాలెం మండల ఎంఈఓ లు జె. సుబ్బయ్య, ఐ. పురుషోత్తంల ఆధ్వర్యంలో విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బొడ్డు. బాలచంద్ర మరియు పల్లెపాలెం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వై. శ్రీనివాసరావు లు న్యాయ నిర్ణేతలుగా వేటపాలెం మండలంలో 8, 9,10 తరగతులు చదువుతున్న హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పందిళ్ళపల్లి, వేటపాలెం, దేశాయిపేట, కొత్తపేట, కొణిజేటి చేనేతపురి, గిరిజన ఆశ్రమ పాఠశాల, జ్యోతిరావు బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచనలో ఎం. చాతుర్య, కె. గౌతమి, డి. శ్రావణి, వక్తృత్వ పోటీలలో రిషిక, కార్తికేయ, భాగ్యశ్రీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన ఆరుగురు విద్యార్థులకు భారత స్వాతంత్రోద్యమానికి సంబంధించి క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వేటపాలెం గర్ల్స్ హైస్కూల్ కు విద్యార్థులు పృధివి. రుత్విక్ కార్తికేయ, కె. గౌతమి, పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థిని జె. భాగ్యశ్రీ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొంది చీరాల నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొనటానికి అర్హత పొందారు. వీరు నవంబర్ మూడవ తేదీన బాపట్లలోని ఎస్.ఎం. గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో నిర్వహించు చీరాల నియోజకవర్గస్థాయి క్విజ్ పోటీలలో పాల్గొంటారు. ఆ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన వారు నవంబర్ 24 – 26 తేదీలలో అమరావతి లో నిర్వహించు నమూనా అసెంబ్లీ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ తరపున ఎమ్మెల్యేగా పాల్గొంటారు. ఈ సందర్భంగా వేటపాలెం మండల ఎంఈఓ లు, మండల లోని ఉపాధ్యాయులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

# విపత్తు సమయంలో జగన్ వ్యాఖ్యలు అర్థరహితం - ఎమ్మెల్యే ఏలూరి

- రాజకీయ లబ్ధికోసం అడ్డగోలు ఆరోపణలేనని ఎమ్మెల్యే ఏలూరి..
- ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే ప్రజలు నమ్మరు..
- సీఎంగా ఉన్నప్పుడు జగన్ ఎప్పుడూ పొలంలో అడుగుపెట్టలేదు..
- పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం..
- యుద్ధప్రాతిపదికన దెబ్బతిన్న రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశం..
- ద్రోణాదులలో రైతులతో మాటామంతి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు..
- మార్టూరులో పునరావాస బాధితులకు సరుకులు పంపిణీ..
- బస్సు ప్రమాద బాధితురాలు కుటుంబానికి పరామర్శ..
- పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ఎమ్మెల్యే ఏలూరి..





పర్చూరు పల్నాటి సాక్షి అక్టోబర్ 31, మొంథా తుఫాను నేపథ్యంలో వరదలు, గాలివానలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ చేస్తున్న విమర్శలు పూర్తిగా అర్థరహితమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్రంగా స్పందించారు. ప్రజలు బాధపడుతున్న వేళ విమర్శల పేరుతో అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం బాధ్యతా రాహిత్యమని ఆయన మండిపడ్డారు. సీఎంగా ఉన్నప్పుడు జగన్ ఒక్కసారైనా పొలంలోకి అడుగుపెట్టలేదు. ప్రజల దుస్థితి తెలియని వారు ఇప్పుడు ప్యాలెస్‌లో కూర్చొని సానుభూతి ప్రసంగాలు చేస్తే ఎవ్వరూ నమ్మరు" అని ఏలూరి ఎద్దేవా చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం" తుఫాను ప్రభావంతో వరదలతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని ఏలూరి భరోసా ఇచ్చారు. అధికార యంత్రాంగం ద్వారా నష్టాల అంచనాలను వేగంగా పూర్తి చేసి, సహాయ చర్యలు ప్రారంభించేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రోడ్ల పునర్నిర్మాణంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు వరదలు, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలు జారీ చేశారు. పల్లెల మధ్య రవాణాకు ఇబ్బంది లేకుండా వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు భవనాలు శాఖ పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జిలను గుర్తించి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

ద్రోణాదులలో రైతులతో మాటామంతి ద్రోణాదుల గ్రామంలో రచ్చబండ వద్ద ఉన్న రైతులతో ఎమ్మెల్యే ఏలూరి ముచ్చటించారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పంటలు నష్టం చెందిన ప్రతి కుటుంబాన్ని అందుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. మార్టూరులో పునరావాస బాధితులకు సరుకుల పంపిణీ మార్టూరులో వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రంలో బాధితులకు అత్యవసర సరుకులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రజలకు ఏ ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా ముంపు కాలనీలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాన్ని తరలించినట్లు వెల్లడించారు. బస్సు ప్రమాద బాధితురాలికి పరామర్శ ఇటీవల కర్నూలు జరిగిన బస్సు ప్రమాదంలో పూసపాడు చెందిన గన్నమనేని ధాత్రి మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అత్యవసర వైద్య సహాయం కోసం ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన ఎల్ ఓ సి(లెటర్ ఆఫ్ క్రెడిట్) చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. ఇంకొల్లు గ్రామానికి చెందిన షేక్ షబానా కు అత్యంత అవసర చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ: 50,000 చెక్కును,అలాగే పూనూరు గ్రామానికి చెందిన తెలగతోటి శృతి కు అత్యంత అవసర చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ: 80,000 చెక్కును అందజేశారు. అలాగే పూనూరు కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింతల వాసు మృతి చెందగా ఆ కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్..

- రక్తదానం చేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత..
- రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం పొయ్యండి..
- జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్





బాపట్ల పల్నాటి సాక్షి అక్టోబర్ 31, రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం పొయ్యండని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న సూర్య కాళి ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, యువత రక్తదానం చేశారు. రక్తదానం చేసేందుకు విచ్చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, యువతతోహొ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడారు దానం చేసే ప్రతి ఒక్క "రక్తపు బిందువు" మరొకరికి ప్రాణం పొసే "అమృత బింధువు" అవుతుందని,హొ ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశంలో రక్త నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, రోడ్డు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వారికి, శాస్త్రం చికిత్సల సమయంలో ఎంతో మందికి రక్తం యొక్క అవసరం ఉంటుందన్నారు. మనం దానం చేసే రక్తం అటువంటి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తరచుగా రక్తదానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని, రక్తదానం చేయడం వలన శరీరంలో కొత్త రక్తం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాజం కొరకు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి పళ్ళ రసం, పళ్ళు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాహొఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, రక్షణకు, శాంతియుత వాతావరణాన్ని కల్పించడానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు భద్రత కల్పించేందుకు చట్టాలను పరిరక్షించేందుకు పోలీస్ యంత్రాంగం నిరంతరం నిర్వహించే విధులు గురించి, ప్రస్తుత చట్టాల గురించి యువతకు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.హొ స్మృతి పెరడ్, అమరవీరుల గ్రామాలను సందర్శించడం, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించుకోవడం, పోలీస్ సిబ్బంది అమరవీరుల కుటుంబాలకు మెడికల్ క్యాంపులు నిర్వహించడం, ఓపెన్ హౌస్ వంటి పలుహొ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వాటిలో భాగంగా ఈ రోజు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పోలీసులు ప్రజల శాంతి భద్రతల పరిరక్షణతోపాటు సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణాంతకరమైన వ్యాధులు, మెడికల్ ఎమర్జన్సీ, ఇతర ఆపద సమయాలలో రక్తం దొరకక చాలా మంది మరణిస్తున్నారని, మన దేశంలో, రాష్ట్రంలో రక్తపు నిల్వల కొరత ఉందని, మనం దానం చేసే ప్రతి ఒక్క "రక్తపు బిందువు" మరొకరికి ప్రాణం పొసే "అమృత బింధువు" అవుతుందన్నారు. ప్రతి పౌరుడు రక్తదానం చెయ్యడం బాధ్యతగా భావించాలన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం కొరత ఏర్పడకుండా రక్తదానం చేయుటకు మనం ముందుండాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా జిల్లా అడిషనల్ డిహెచ్ఎంఓ వి.సొమ్లు నాయక్, బావట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, ఏఆర్ డిఎస్పి పి.విజయ సారధి, ఎస్బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ,బాపట్ల పట్టణం ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు గారు, వెల్ఫేర్ ఆర్ ఐ శ్రీకాంత్, చీరాల ఏరియా హాస్పిటల్ డాక్టర్స్ భరత్, రాజేష్ లు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాల్సిందే - ఆర్ రత్నాకర్




బాపట్ల పల్నాటి సాక్షి అక్టోబర్ 31, ఎస్సీ వర్గీకరణ పేరుతో ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయనీ ఆర్ ఏ సీ సీ మాల మహానాడు నాయకులు ఆర్ రత్నాకర్ అన్నారు.స్థానిక సాయి ప్యాలెస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ దళితుల ఐక్యత దేశవ్యాప్త రాజకీయ కుట్ర అన్నారు.సామాజిక న్యాయం ఎస్సీలకు పడవేసి ఎంగిలి మెతుకులేనా అని ప్రశ్నించారు.సామాజిక న్యాయం పట్ల చిత్తశుద్ధి ఉంటే ముఖ్య మంత్రి పదవి ఏడాదికి ఒక వర్గానికి ఇవ్వండి అన్నారు.ఎన్నికల హామీలు పక్కన పెట్టీ ఎస్సీ వర్గీకరణ పై దృష్టి పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. రిజర్వేషన్ కోట పెంచాలన్నారు.రామాలయం రామ జన్మ భూమి నినాదంతో గెలిచిన బీజేపీ, ఫరీదా బాద్ లో ఓడిపోయిందన్నారు.అయోధ్య ప్రాంతంలో బిజెపి ఓడిపోయిందన్నారు.గతంలో కన్నా 30 శాతం ఓడిపోవడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ లను ముక్కలు చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో నీ ఎస్సీలు దిన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. పంజాబ్ వ్యవసాయ చట్టాలు వెనక్కు తీసుకోవడం జరిగిందన్నారు.ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వేటపాలెం విద్యార్థిని..



వేటపాలెం పల్నాటి సాక్షి అక్టోబర్ 31, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులోని డిఆర్ఆర్ఎం హైస్కూల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా కు సంబంధించి అండర్ -17 రాష్ట్రస్థాయి వాలీబాల్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్ లో వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన కె. గాయత్రి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి. వేణుగోపాలరావు తెలియజేశారు. నవంబరు,1 నుండి రాజమండ్రి దగ్గర కొవ్వూరులో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో గాయత్రి పాల్గొంటుందని పి.డి. లు జె.దేవబిక్షం, జె. శ్రావణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన మంత్రి అనగాని.





రేపల్లె పల్నాటి సాక్షి( అక్టోబర్ 31): రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు పాలు కాకూడదన్న సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రజలకు సకాలంలో %జవీ=ఖీ% చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తోందని రాష్ట్ర రెవిన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసే కార్యక్రమంలో పాల్గొనాలని మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం పరిధిలోని 48 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.82 లక్షల 67వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అదేవిధంగా ప్రజలు కూడా కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా కమిటీ చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడపాటి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, పంతాని సాయికుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..



వేటపాలెం పల్నాడు సాక్షి అక్టోబర్ 31, ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పుట్టినరోజు సందర్భంగా, దేశాయిపేట పంచాయితీ లోని నవజ్యోతి కొత్తకాలని లొ మెంధా తూఫాన్ వళ్ళ నష్టపోయిన కుటుంబాలకి నిత్యవసర సరుకులు సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వేటపాలెం మండల్ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు సాదు రాఘవరావు, చీరాల నియోజకవర్గం మహిళా అధ్యక్షులు సీతామహాలక్ష్మి, మాజీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు,వేటపాలెం బిసి సెల్ అధ్యక్షులు యారసు ఉమామహేశ్వరరావు మండల మహిళా అధ్యక్షులు నర్మదా ప్రశాంతి, వేటపాలెం యూత్ అధ్యక్షులు ఖాదర్, మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె. ఖాదర్, ఆసిఫ్, నూరుల్లాహ్,పందిళ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, ఎస్.కె.షరీఫ్, పిట్టు హనుమంతురెడ్డి, రామిరెడ్డి, పృధ్వి ఆంజనేయులు, గుంటూరు శ్రీనివాసరావు, లేళ్ళ భాస్కరరావు, కౌశిక్, దంతం వెంకట సుబ్బారావు, హాలే, చొప్పరపు సుబ్బారావు, కంచి సాంబిరెడ్డి, వివిధ విభాగల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో ఘంటసాల విగ్రహం వద్ద ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక కార్యవర్గ సమావేశం..

- విజయవాడలో నవంబర్ 2 వ తేదీన ఘంటసాల ది గ్రేట్ బయోపిక్ సినిమాను విజయవంతం చెయ్యాలి..
- ఆహ్వాన కమిటీ అధ్యక్షులు, కోట వెంకటేశ్వర రెడ్డి. గాదే హర హరరావు..



చీరాల పల్నాటి సాక్షి అక్టోబర్ 31, విజయవాడలో రానున్న నవంబర్ 2వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు బెంజ్ సర్కిల్ సమీపంలోని ట్రెండ్ సెట్స్ లో ప్రదర్శించనున్న ఘంటసాల ది గ్రేట్ బయోపిక్ సినిమాను విజయవంతం చేయాలని చీరాల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, సభ్యులు గాదెహరరావు, పాలెపు మోహన్ రావు, కార్యదర్శి ఆరిగ వెంకటరావు, పి నాగ మనోహర్ లోహియా సంయుక్తంగా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. చీరాల ఘంటసాల విగ్రహం వద్ద జరిగిన ఆహ్వాన కమిటీ సమావేశంలో చీరాల పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఘంటసాల సినిమాను విజయవంతం చేయాలని సమావేశం కోరడం జరిగింది. విజయవాడలో ట్రెండ్ సెట్ లో నవంబర్ 2వ తేదీన ఒకే ఒక్క రోజు సినిమాగా ప్రివ్యూ షో గా ప్రదర్శన ప్రదర్శించబడుతుందని, ఈ సినిమా ప్రపంచ స్థాయిలో కోట్లాది తెలుగుజాతి ప్రజలు ఆరాధించే మహా గాయకులు పద్మశ్రీ ఘంటసాల జీవిత చరిత్రలో ఒక గాయకుని జీవిత చరిత్రను గొప్ప సినిమాలు రూపొందించటం ఇదే ప్రధమని ఆహ్వాన కమిటీ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఘంటసాల చరిత్ర ను భావితరాలకు అందించాలని లక్ష్యంతో ఆ మహనీయుని జీవిత చరిత్రను సినిమాగా రూపొందించిన సిహెచ్ రామారావు తెలుగుజాతికి అంకితం చేశారన్నారు. చీరాల పరిసర ప్రాంత ప్రజలు ఘంటసాల బయోపిక్ సినిమాను తిలకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్యాంబాబు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఏలేశ్వరం ఏఈ జి సూర్యనారాయణను సన్మానించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ఏలేశ్వరం,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాను నేపథ్యంలో ప్రత్తిపాడు నియెజకవర్గంలో విద్యుత్తు శాఖ అధికారులు పనితీరుపై ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సంతోషం వ్యక్తం చేసారు.ముఖ్యంగా పెను గాలులు, వర్షాలు అధిక శాతంలో నమోదైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విధులు నిర్వర్తించిన విద్యుత్ శాఖ అధికారులు పనితీరుపై ప్రశంసలు కురిపించారు. ఏలేశ్వరం ఏఈ సూర్యనారాయణను ప్రత్తిపాడు,శంఖవరం,రౌతులపూడి మండలాల విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను శాలువాతో సత్కరించారు.తుఫాను ప్రభావంతో ప్రజలందరూ ఇంటిలో ఉండాలని ప్రభుత్వం హెచ్చరించదని,కానీ తమ ఉద్యోగ నిబద్ధతతో విద్యుత్ శాఖ అధికారులు ప్రతిక్షణం ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదని కొనియాడారు.

# ఏలేరు కాలువకు గండి... పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా కిర్లంపూడి: పల్నాటి సాక్షి ప్రతినిధి కిర్లంపూడి మండలం రాజుపాలెం వద్ద ఏలేరు కాలువకు గండి పడింది. ఏలేరు రిజర్వాయర్ లోకి భారీగా నీరు వచ్చి చేరుతుండటంతో కిందికి 8675 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దాంతో ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇప్పటికే అధికారులు పలు చోట్ల గట్లను పటిష్ట పరిచారు. ఐతే రాజుపాలెం వద్ద బలహీనంగా ఉన్న చోట నుండి నీరు పొంగి గండిపడింది. అలా గండిపడి వరి పంట పొలాలను ముంచుతుంది. గండిపడిన ప్రాంతాలను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి రైతులను ముంచేస్తూ ఉంటుంది. నీరు ఎక్కువైనా పొలానికి ఇబ్బందే, నీరు తక్కువైన పొలానికి ఇబ్బందే. అయితే ప్రకృతి వల్ల రైతులు ఎప్పుడు నష్టపోతూ ఉన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి సకాలంలోనే వారికి నష్టపరిహారాన్ని అందజేస్తామని తెలియజేశారు.

# ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

- ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం అప్రమత్తత వల్లే నష్ట తీవ్రత తగ్గింది ....జ్యోతుల నెహ్రూ





కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 31: పల్నాటి సాక్షి ప్రతినిధి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగం ముంతా తుఫాన్ పై ముందస్తు ప్రణాళికలో తో నష్ట తీవ్రత తగ్గిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి తో కలిసి కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగరాయునిపాలెం, రాజుపాలెం, ముక్కొల్లు గ్రామాలలో పర్యటించి మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించి వాలు కాలువ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నన్ను అనేకసార్లు అప్రమత్తం చేయడం జరిగిందని ముఖ్యంగా ఏలేరు ఆయకట్టు ఎలా ఉందని నన్ను అడగడం జరిగిందని గత సంవత్సరం ఇక్కడ భారీ వరదల కారణంగా ఎక్కువ నష్టం జరగడంతో ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారని నేను కూడా ఇక్కడ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తు ప్రణాళికలతో నష్ట నివారణ తగ్గించామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏలేరు ఆధునికరణకు కృష్ణావరం నుంచి గోనేడ వరకు రిటర్నింగ్ వాలు కట్టించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, తోట రవి, వీరం రెడ్డి కాశి బాబు, తోట గాంధీ, తూము కుమార్, చదరం చంటిబాబు, కుర్ల చిన్నబాబు, కాళ్ల వెంకటేష్, జ్యోతుల రాంబాబు, బో సుబ్బారావు, ఇరిగేషన్ అధికారులు, పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ నేతృత్వంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" (ఐక్యత కొరకు పరుగెడదాం) కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు..

- సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించిన జిల్లా ఎస్పీ
- పోలీస్ సిబ్బంది చేత స్వయంగా జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ
- జెండా ఊపి "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ సిబ్బంది, ఎన్.సి.సి విద్యార్థులు..
- విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనకు ఆదర్శప్రాయం..
- బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్ ఐపీఎస్






బాపట్ల పల్నాటి సాక్షి అక్టోబర్ 31, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ అక్టోబర్ 31న శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రాష్ట్రీయ ఏక్తా దివస్" (జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ గారు పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ సిబ్బంది, విద్యార్థుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేపించి తదుపరి "రన్ ఫర్ యూనిటీ" (జాతీయ సమైక్యత పరుగు) కార్యక్రమానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 2 కిలోమీటర్ల వరకు జరిగిన జాతీయ సమైక్యత పరుగులో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్సీసీ విద్యార్థులు పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి బాపట్ల పట్టణంలోని చీలి రోడ్డు మీదుగా ఫ్లై ఓవర్ వరకు జాతీయ సమైక్యత పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర ఐపీఎస్ మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి ప్రారంభమైన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు శుక్రవారం తో ముగుస్తున్నాయన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని "రాష్ట్రీయ ఏక్తా దివస్" (జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ చరిత్రలోనే అపూర్వమైన నాయకుడని అతని యొక్క దూర దృష్టి, ధైర్యం వలన స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో ఉన్న 560 సంస్థానాలను ఏకం చేసి అఖిలభారత నిర్మాణానికి పునాది వేయడం జరిగిందని తెలిపారు. ఐక్యత లేకుండా బలం లేదు బలం లేకుండా పురోగతి లేదు అనే సిద్ధాంతం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు నమ్మి ఆచరించటం వలన దేశంలో శాంతి, సోదర భావం నెలకొన్నాయని తెలిపారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం శాంతి భద్రతల గురించి, దేశ భద్రత గురించి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికని తెలిపారు. పోలీస్ వ్యవస్థ అనేది కేవలం చట్టాన్ని అమలు చేయడానికి మాత్రమే కాకుండా ప్రజలకు రక్షణ కారకులుగా, శాంతి దూతలగా, దేశ పురోగతిలో భాగస్వాములై ఉన్నారని, ఈ పరుగు ద్వారా ఐక్యత భావనను ప్రతి ఒక్కరిలో పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి, మొదటి హోం మంత్రిగా పనిచేసిన భారతదేశ ఉక్కు మనిషిగా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని 2014 వ సంవత్సరం నుండి "రాష్ట్రీయ ఏక్తా దివస్" గా దేశమంత నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఏ.ఆర్ డీఎస్పీ పి.విజయ సారథి, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, పట్టణ సీఐ ఆర్.రాంబాబు, రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు, రూరల్ సర్కిల్ సీఐ బి.హరికృష్ణ, ఆర్ఐ లు షేక్.మౌలుద్దీన్, శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో తిరిగే పందులను కట్టడి చేసుకోవాలి... కమిషనర్ సాంబశివరావు.



రేపల్లె పల్నాటి సాక్షి ( అక్టోబర్ 31 ): పట్టణంలో నివాసాల మధ్య, రోడ్ల వెంట సంచరించే పందులను పట్టి అడవులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు పందుల యజమానులకు తెలియచేశారు.మునిసిపల్ కార్యాలయంలో ఈ రోజు పందుల యజమానులతో మునిసిపల్, పోలీస్ అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు.రెండు రోజులలో పందులను బయట తిరగకుండా కట్టడి చేసుకోవాలని, లేనియెడల నెల్లూరు నుండి పందులను పట్టేవారిని పిలిపించి, బయట తిరిగే పందులను పట్టి అడవులకు పంపటం జరుగుతుందని పందుల యజమానులకు తెలియచేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు పందుల యజమానులు,శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు,శానిటేషన్ సెక్రటరీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం







పల్నాటి సాక్షి దొరవారి సత్రం మండలం తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరికి ఇదే నిలువెత్తు నిదర్శనం. నెలబల్లి దగ్గర బైపాస్ ఆనుకొని ఎంతో విలువైన ప్రభుత్వ భూములను ఎదేచ్చగా ఆక్రమిస్తున్నారంటే స్థానిక రెవెన్యూ అధికారుల అండదండలు లేకపోలేదు. గతంలో హెచ్చరిక బోర్డులు నాటినప్పటికీ మరల ఆక్రమిస్తున్నారు అంటే రెవెన్యూ అధికారుల చట్టపరమైన చర్యలు వైఫల్యతే కారణమని స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# పునర్వస్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పన చేపట్టాలి.







రేపల్లె పల్నాటి సాక్షి ( అక్టోబర్ 31): పునరావస కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి సౌకర్యాలు అందజేయాలని సీనియర్ టిడిపి నాయకులు మంత్రి అనగానే సీనియర్ టిడిపి నాయకులు మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అధికారులకు సూచించారు. శుక్రవారం రేపల్లె మండలం పెనుముడి గ్రామంలోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూపునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. పెనుమూడి పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణా నది వరద ప్రవాహాన్ని పరిశీలించి పెనుమూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు అన్నదానం చేసి రేషన్ పంపిణి చేసిన మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ , రామలక్ష్మి , ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు , మోర్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజర్వ్ కన్జర్వేటర్ నాగేశ్వర నాయక్ తదితరులు ఉన్నారు.

# చేనేత కార్మికులకు నష్టపరిహారం అందజేయాలి.



రేపల్లె, పల్నాటి సాక్షి ( అక్టోబర్ 31):మొంధా తుఫాన్ కారణంగా నష్ట పోయిన చేనేత కార్మికులకు వెంటనే నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగంకార్యదర్శి పట్టెం శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పనిలేక చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు పడుచునారని, అలాగే తుఫాను కారణంగా మగ్గం పైఉన్న నూలు, వస్త్రాలు తడిసి పాడైపోయి నష్టము వాటిల్లిదన్నారు. కావున అధికారులు పరిశీలించి వెంటనే సాహాయక చర్యలు తీసుకొనెలా ప్రభుత్వ%శీ% ఆదేశాలు జారీ చేయాలన్నారు. గతములో రావసిన సంక్షేమపథకాల బకాయిలను, ప్రభుత్వం ప్రకటించిన నేతన్న నేస్తం 25వేలు రూపాయలను వెంటనే విడుదల చేసి చేనేత కార్మికులను ఆడుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తుపాను బాధితులకు బియ్యం, సరుకులు



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 31కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో తుపాను బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని టీడీపీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తుపాను బాధితులకు వెంటనే సాయం చేయాలనే తపన,స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆదేశాలతో బియ్యం, నిత్యావసర వస్తువులను శుక్రవారం పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలోనే పేదలందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన పార్టీల గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,గరిగంటి శ్రీనివాసరావు,నీటి సంఘాల ఉపాధ్యక్షులు నాగఅంజనేయులు, బీసాబత్తుని నరసింహారావు, నర్రావుల వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# మెంధా తుఫాను ప్రాంతాలలో పర్యటించిన శాసనసభ్యులు జనార్ధన్



ఒంగోలు అక్టోబర్ 31. పల్నాటి సాక్షి ఒంగోలు మండలం లోని మెంధా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు వలేటివారిపాలెం, కరవాది, ఉలిచి, బొద్దులూరివారి పాలెం, దేవరంపాడు గుండాయిపాలెం గ్రామాల నందు పర్యటించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నీటమునిగిన పొలాలను, గుండ్లకమ్మ ప్రవాహిక ప్రాంతాలలో పరిశీలించి, రైతులతో మాట్లాడి తుఫాన్ కారణంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవడం జరిగినది. ప్రభుత్వం ప్రజల పక్షాన పూర్తిగా నిలబడి ఉందని వారికి భరోసా ఇచ్చారు. ప్రతి బాధిత ప్రజల నష్టం ఖచ్చితంగా నమోదు అయ్యేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నడం జరిగినది.

# శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుఫాన్ బాధితులకు బియ్యం సరుకులు పంపిణీ



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 31 శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, కర్లపాలెం మండలం కొత్త నందాయపాలెంలో మోంతా తుఫాను బాధితులు 7 కుటుంబాల వారికి10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షుడు పెనుమెత్స శివాజీ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్కల ప్రభాకర్ రెడ్డి, శవనం శ్రీనివాసరెడ్డి, పొన్నూరు చిరంజీవి పాల్గొన్నారు

# దోస్తీ పౌండేషన్ ఆధ్వర్యంలో చెరువు కొమ్ముపాలెం లో 70కుటుంబాలకు సరుకులు పంపిణి – పంపిన చేసిన పౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్



ఒంగోలు అక్టోబర్ 31.పల్నాటి సాక్షి దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యం లో ఒంగోలు శివారు ప్రాంతం చెరువుకొమ్ము పాలెం అంబేద్కర్ నగర్ కాలని లో మొంతా తూఫాన్ వల్ల గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కారణంగా కాలనీ నీళ్ల చేరి 70 కుటుంబాలు తినడానికి తిండి లేక తాగడానికి నీళ్ల లేక చాలా ఇబ్బంది పడుతున్నారు షేక్ మహబూబ్ ఆధ్వర్యం లో ఆ కుటుంబాలకు బియ్యం, పండ్లు ఇవ్వడం జరిగింది. మహబూబ్ మాట్లాడుతూ ఇలాంటి నిరుపేద కుటుంబాలకు మా దోస్తీ ఫౌండేషన్ తరుపున ఎప్పుడు కూడా మా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే పెద్ద మనసు తో ఎవరైనా సహాయం చెయ్యదలచ్చిన వారు మా దోస్తీ ఫౌండేషన్ సంప్రదిస్తే మేము వారికి సహాయం చెయ్యడానికి మేము ఎప్పదు అందుబాటులో ఉంటామని తెలిపారు మా సెల్ నెంబర్ 8886558999.ఈ సేవ కార్యక్రమంలో షేక్ సర్దార్ భాషా, దన్నావరపు మస్తాన్ రావు, జడ శ్రీనివాస రావు, బాబ్జీ. తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న – మాజి ఎమ్మెల్యే అన్నా. రాంబాబు.



మార్కాపురం అక్టోబర్ 31.పల్నాటి సాక్షి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని 3వ వార్డ్ డ్రైవర్స్ కాలనీ నందు మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్తఅన్నారాంబాబుపాల్గొన్నారు.కోటి సంతకాల ప్రజా ఉద్యమంఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు.

# ఇంతకాలం దేశ సేవలో ఇప్పుడు ప్రజా సేవ లోకి



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 31 రాజకీయాల్లో కి ప్రజా సేవ చేయటానికి విశ్రాంత సైనికుడు సిద్ధమయ్యారు. అతని పేరు పిట్టు ధనుంజయ రెడ్డి. ఇప్పటివరకు తాను చేసిన వృత్తి భారత సైన్యంలో సేవలందించడం దేశానికి సేవ చేసి ఇప్పుడు ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి తన తొలి అడుగులు ప్రారంభించడానికి సిద్ధమయ్యారు. మొట్టమొదటిగా ఆంధ్ర రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి గారిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రజాసేవ చేయాలనే తన సంకల్పాన్ని ఆయనకు వివరించారు మొత్తం మీద ప్రజాసేవ చేయడానికి ఊహించని విధంగా ముందుకు వచ్చిన ధనుంజయ రెడ్డి రాకతో కర్లపాలెం పంచాయతీ రాజకీయాలు జోరందుకున్నాయి .ఎవరు ఊహించినటువంటి ఈ సంఘటనతో ఒక్కసారిగా కర్లపాలెం రాజకీయం వేడెక్కింది. రాజకీయాల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనేది కూలంకుషంగా త్వరలోనే వెల్లడిస్తానని ధనుంజయ రెడ్డి తెలియజేశారు.

# మెంతా బాధితులకు బియ్యం సరుకులు



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 31 .కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలో మెంతా తుపాను బాధితులకు గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆస్తి,ప్రాణ నష్టాలు జరగలేదన్నారు. తుపాను బాధితులను ప్రభుత్వం ఆదుకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇంచార్జి చీరాల శ్రీనివాసరెడ్డి, వార్డు మెంబర్ నాగ బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నీతి నిజాయితీ కేరాఫ్ అడ్రస్ బోయినపల్లి వారి కుటుంబం.

– అలాంటి కుటుంబం నుంచి పంచాయతీ అభ్యర్థిగా వస్తే కామరాజుపేట గ్రామ ప్రజానీకం స్వాగతిస్తాం.



గోకవరం/పల్నాటి సాక్షి ప్రతినిధి.నీతి నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ బోయినపల్లి వారి కుటుంబం. అంటూ కామరాజుపేట గ్రామ ప్రజానీకం డంకాపదంగా స్వాగతిస్తున్నామంటూ పలు సంఘాల నాయకులు పలు కులాల నాయకులు తేలియా పరుస్తున్నారు. ఈ సందర్భంగా కామరాజుపేట గ్రామ ప్రజానీకం మీడియాతో మాట్లాడుతూ స్వర్గీయ బోయినపల్లి నారాయణరావు, కామరాజుపేట గ్రామంలో ఎంతోమంది నాయకులను తయారు చేసి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందని పలువురు పెద్దలు తెలియజేస్తున్నారు. అదేవిధంగా బోయినపల్లి నారాయణరావు గారి చరిత్రలో ఎమ్మెల్యేలు ఎంపీలు ఎంతోమందికి రాజకీయ గురువుగా ఉన్న చరిత్ర బోయినపల్లి వారిదేనని గ్రామ ప్రజలు డంకాపదంగా తెలియపరుస్తున్నారు. అలాంటి మహానుభావుడు కుమారుడు బోయినపల్లి రాజేంద్ర కుమార్, (బాబు) కామరాజుపేట పంచాయితీ సర్పంచిగా పోటీ చేస్తే తమకు ఎదురేలేదంటూ అన్ని కులాల ప్రజలు డంకాపదంగా జేజేలు పలుకుతున్నారు. కామరాజుపేట గ్రామంలో ఎంతోమంది బడా లీడర్లు ఉన్నారు. గ్రామానికి చేసిందేమీ లేదు. కానీ కామరాజుపేట గ్రామానికి బోయినపల్లి వారి కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. దానికి నిదర్శనంగా బోయినపల్లి వారి కుటుంబం నుంచి బాబు పంచాయతీకి పోటీ చేస్తే తమకు ఎదురీలేదని ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పలు సంఘాలు పెద్దలు గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. అలాగే మరి కొంతమంది పెద్దలు మాట్లాడుతూ బోయినపల్లి వారి కుటుంబం అంటే కరణం గారు. అలాంటి కుటుంబం అంటే కామరాజుపేట గ్రామానికి అత్యంత అపారమైన గౌరవం ఉందని. ఆ గౌరవాన్ని నిలబెట్టుకునేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నామని, యువకులు పెద్దలు ఉత్సాహం చూపుతున్నారు. అందరికీ ఆప్తులు బోయినపల్లి వారి కుటుంబం పంచాయతీ ఎన్నికలలో వారి కుటుంబం తరపున నుంచుంటే.ఆ కుటుంబానికి అడ్డొచ్చే విధంగా కామరాజుపేట గ్రామంలో ఎవరూ లేరని పలు సంఘాలు పెద్దలు, పలు కులాల నాయకులు తెలియపరుస్తున్నారు.

Edited, Printed, Published & Owned by : NAMBURI CHINNA SAIDAIAH, VRO Colony, RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.), AP (State) and Printed at M/s VASANTH PRINTERS, 2-348/40, Main Road, MULAPALEM, GUNTUR- 515591, AP and Published at RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.) (A.P), Editor : NAMBURI CHINNA SAIDAIAH, RNI/APTEL/2023/85189, E-mail : namburi.saidarao@gmail.com, Cell: 8919255756, 9866374146